క్లుప్తంగా

పోలింగ్ స్టేషన్ల పరిశీలన

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండలంలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ స్టేషన్ల కోసం శనివారం మండలంలోని పలు పాఠశాలలను ఎస్ఐ ఎస్.ధర్మా పరిశీలించారు. ఇండ్లూరు, పజ్జూరు, సర్వారం, తిప్పర్తి, వెంకటాద్రి పాలెంతోపాటు మొత్తం 10 పాఠశాలలను పరిశీలించారు.

నేడు ప్రజాచైతన్య యాత్ర

చండూరు(గట్టుప్పల్) : గట్టుప్పల మండలం వెల్మకన్నె గ్రామం నుంచి ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యే రెండో దఫా ప్రజాచైతన్య యాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రావుల రమేష్, భీమగాని మల్లేశం పిలుపునిచ్చారు. శనివారం వారు గట్టుప్పల్ మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. వెల్మకన్నె గ్రామానికి టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి ఉదయం 7.30 కు చేరుకొని, గట్టుప్పల మండల కేంద్రం, శేరిగూడెం, ఖమ్మగూడెం, తేరట్‌పల్లి, నామాపురం, అంతంపేట గ్రామాల్లో ప్రజాచైతన్య యాత్ర నిర్వహిస్తారని తెలిపారు.

నూతన కమిటీ ఎన్నిక

కనగల్ : హనుమాన్ శక్తి జాగరణ సమితి నూతన కమిటీని శనివారం మండల పరిధిలోని జి యడవల్లి గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా పోలోజు వెంకటాచారి, అధ్యక్షుడిగా పగడాల దశరథ, ఉపాధ్యక్షులుగా కొప్పుల శంకర్, శ్రీను, గణేశ్, ప్రధానకార్యదర్శిగా పులకరం గణేశ్, సహాయ కార్యదర్శులుగా యాదయ్య, మల్లయ్య, రాజు, కోశాధికారిగా మాచర్ల శ్రీను, గౌరవ సలహాదారులుగా కృష్ణయ్య, పెద్దులు, కనకయ్య, ఈసీ మెంబర్లుగా అశోక్, వెంకన్న, స్వామినాథం, సోము స్వామి, లింగయ్య, గోపిలు ఎన్నికయ్యారు.

వీధి వ్యాపారులకు గొడుగులు అందజేత



గొడుగులు అందజేస్తున్న శేపూరి రవీందర్

చిట్యాల : పట్టణంలోని వీధి వ్యాపారులకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శేపూరి రవీందర్ శనివారం గొడుగులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముద్ర రుణాలను చిరువ్యాపారులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చికిలంమెట్ల అశోక్, మాస శ్రీనివాస్, పల్లె వెంకన్నగౌడ్, జయారపు రామకృష్ణ, గుండాల నరేష్‌గౌడ్, పురం ప్రశాంత్ పాల్గొన్నారు.

కొడుకుపై తండ్రి ఫిర్యాదు

రామగిరి(నల్లగొండ): తన కొడుకు మానసిక స్థితి సరిగ్గా లేదని తండ్రి శనివారం తిప్పర్తి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వివరాలు.. మండలంలోని సిలార్‌మియాగూడెంకు చెందిన నూకపంగ బ్రహ్మయ్యకు ఇద్దరు కుమార్తెలు, ముగ్గురు కుమారులు ఉన్నారు. బ్రహ్మయ్య రోజు కూలీ పని చేసుకుంటూ జీవనం గడుపుతున్నాడు. చిన్న కుమారుడు నూకపంగ నరహరి మతిస్థిమితం లేకపోవడంతో వైద్యులకు చూపించామని, నయం కాలేదని చుట్టు పక్కల ఉన్నవారిని చేతికి అందిన వస్తువులతో దాడికి పాల్పడుతున్నట్లు పేర్కొన్నాడు. చికిత్స కోసం ఎర్రగడ్డ ఆస్పత్రిలో చేర్పించి తమకు రక్షణ కల్పించాలని ఫిర్యాదులో పేర్కొన్నాడు.

చెర్కుపల్లి సర్పంచ్ తండ్రి మృతి

కేతేపల్లి : మండలంలోని చెర్కుపల్లి గ్రామ సర్పంచ్ చినబొస్క ప్రసాద్ తండ్రి రాములు అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. రాములు మృతదేహాన్ని కాంగ్రెస్ నాయకుడు దైద రవీందర్, బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేడి ప్రియదర్శిని, కేతేపల్లి ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, సింగిల్‌విండో చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

వస్తువులు బహూకరణ



మైక్‌సెట్, కుర్చీలు అందజేస్తున్న నర్సయ్య

నకిరేకల్ : మండలంలోని పాలెం గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన ఎల్ఐసీ రిటైర్డు అధికారి ఏర్పుల నర్సయ్య శనివారం మైక్ సెట్, 7 కుర్చీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం వంటల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు చామల నర్సయ్య, తాటిపాముల నర్సింహమూర్తి, సుష్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీ ధరకే ఎరువులు విక్రయించాలి

మాడుగులపల్లి : ఎమ్మార్పీ ధరకే ఎరువులను విక్రయించాలని ఏఓ సైదానాయక్ సూచించారు. మండలంలోని అన్ని ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ దుకాణాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. ఎరువులు కొనుగోలు చేసిన రైతుల ఆధార్ వివరాలను పీఓఎస్ (పాయింట్ ఆఫ్ స్కేల్)లో నమోదు చేయాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు రసీదు ఇవ్వాలని, బోర్డుపై ధరల పట్టిక ఏర్పాటు చేయాలని సూచించారు. దుకాణాల్లో సరిపడా యూరియా అందుబాటులో ఉందని తెలిపారు.

ఇరుకు వంతెనలతో ఇక్కట్లు

- మూసీ కుడి కాల్వపై 60 ఏళ్ల క్రితం నిర్మాణం
- కూలిన రక్షణ గోడలు
- ఆందోళనలో వాహనదారులు



కొత్తపేట సమీపంలో కాల్వపై రక్షణ గోడలు కూలిపోయి ప్రమాదకరంగా ఉన్న వంతెన



కేతేపల్లి వద్ద రక్షణ గోడలు లేని వంతెన

కేతేపల్లి : మూసీ కుడి ప్రధాన కాల్వపై నిర్మించిన వంతెనలు ఇరుకుగా ఉండడంతోపాటు శిథిలావస్థకు చేరుకున్నాయి. దీంతో అవి ఎప్పుడు కూలి ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని కొత్తపేట గ్రామం నుంచి కొర్లపహాడ్‌కు, కాసనగోడు, బొప్పారం, గ్రామాల మీదుగా గుడివాడ, నకిరేకల్ గ్రామాలకు, ఉప్పలపహాడ్ నుంచి తుంగతుర్తి, చెర్కుపల్లి గ్రామాలకు వెళ్లే రహదారిపై ఈ వంతెనలు ఉన్నాయి. అదేవిధంగా మూసీ ఆయకట్టులోని అన్ని గ్రామాల్లో కూడా ఒక ఒడ్డు నుంచి మరో ఒడ్డుకు చేరుకోవడానికి వంతెనలు నిర్మించారు. మూసీ ప్రాజెక్టు నుంచి చివరి ఆయకట్టు గ్రామం వరకు దాదాపు 30 పైగా వంతెనలు ఉన్నాయి. ఈ గ్రామాలకు వెళ్లే ఆర్టీసీ బస్సులు, ఆటోలు తదితర వాహనాలు ఈ ఇరుకు వంతెనల నుంచే వెళ్తుంటాయి. ముఖ్యంగా వ్యవసాయ పనుల నిమిత్తం ట్రాక్టర్లు, ఎడ్ల బండ్లు, ఒకేసారి వంతెనపైకి వచ్చినపుడు తీవ్ర ఇబ్బంది ఎదురవుతోంది.

కేవలం ఒకే వాహనం పట్టేంత వెడల్పు

మూసీ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో దాదాపు 60 ఏళ్ల క్రితం క్రితం అప్పటి అవసరాలకు అనుగుణంగా నిర్మించిన వంతెనలు ప్రస్తుతం ఇరుకుగా మారాయి. కేవలం ఒకే వాహనం మాత్రమే పట్టేంత వెడల్పు ఉన్నాయి. దీనికితోడు శిథిలావస్థకు చేరుకున్నాయి. కొన్నింటికి ఇరువైపులా రక్షణ గోడలు కూలిపోయాయి. కొన్నిచోట్ల స్లాబుకు రంధ్రాలు పడి ఇనుప సీకులు బయటకు తేలాయి. వంతెనలు ఇరుకుగా ఉండడంతో ఎదురెదురుగా రెండు వాహనాలు ఒకేసారి వంతెన పైకి వచ్చినప్పుడు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మూసీ అధికారులు స్పందించి మూసీ కాల్వపై విశాలమైన నూతన వంతెనలు నిర్మించాలని, అప్పటివరకు వంతెనలకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

రక్షణ గోడలు నిర్మించాలి



60 ఏళ్ల క్రితం నిర్మించిన వంతెనలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకుని వరద తాకిడికి కంపిస్తున్నాయి. కాల్వలో నీటి ప్రవాహం ఉధృతంగా ఉన్నపుడు ఇరుకు వంతెన పైనుంచి వెళ్లాలంటే భయమేస్తోంది. వంతెనలకు ఇరువైపులా రక్షణ గోడలు నిర్మించాలి.

–బయ్య నాగరాజు, చెరుకుపల్లి

ప్రమాదాలు జరుగుతున్నాయి



మా గ్రామం వద్ద ఉన్న ఇరుకు వంతెనలపై ప్రయాణించడం ఇబ్బందిగా ఉంది. రాత్రిపూట ప్రమాదాలు జరుగుతున్నాయి. వ్యవసాయ పనులకు ట్రాక్టర్లు, ఎడ్లబండ్లు ఈ వంతెనల పైనుంచే వెళ్తుంటాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళనగా ఉంది.

–ముండ్ల మల్లయ్య, కేతేపల్లి

రజకుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



నకిరేకల్ : శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, రవీంద్రకుమార్, శేఖర్‌రెడ్డి

నకిరేకల్ : రజకుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్‌లోని ఇసాయి కుంట కట్టపై రూ.2 కోట్లతో మోడ్రన్ దోభీఘట్ల నిర్మాణ పనులకు దేవరకొండ, భువనగిరి ఎమ్మెల్యేలు రవీంద్రకుమార్, పైళ్ల శేఖర్‌రెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ అన్ని కుల వృత్తులను కాపాడేందుకు సీఎం కేసీఆర్ ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. రజకులకు 250 యూనిట్ల వరకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తోందన్నారు. రజకుల కోసం హైదరాబాద్‌లో 3 ఎకరాల స్థలం ఇచ్చి వారి ఆత్మగౌరవం నిలబెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, కమిషనర్ బాలాజీ, మున్సిపల్ ఈఈ సత్యనారాయణ, డీఈఈ మనోహర, ఏఈ గౌతమ్ రాజ్, రజక సంఘం అధ్యక్షుడు పగిళ్ల వెంకన్న, యాసారపు అంతయ్య, నాగయ్య, శ్రీను, శంకర్, సతీష్, దుప్పలపల్లి వెంకన్న, జానయ్య, రాజు, సైదులు, నర్సయ్య, పద్మ, వీరయ్య పాల్గొన్నారు.

హెల్త్ సబ్ సెంటర్లకు నిధులు మంజూరు

చిట్యాల: మండలంలోని రెండు హెల్త్ సబ్ సెంటర్ల భవనాల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. తాళ్ళవెల్లంల, చిన్నకాపర్తి గ్రామాల్లో హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణానికి రూ.20 లక్షల చొప్పున వైద్య ఆరోగ్య శాఖ నుంచి నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు.

డిప్యుటేషన్ నిలిపివేయాలి

చిట్యాల : పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ఇంగ్లిష్ సబ్జెక్టును బోధించే ఉపాధ్యాయురాలు మంజులను మరో పాఠశాలకు డిప్యుటేషన్‌పై పంపించడాన్ని నిలిపివేయాలని కోరుతూ ఆ పాఠశాల విద్యార్థులు శనివారం ఆ పాఠశాల ఆవరణలో జరిగిన పేరెంట్స్ సమావేశంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎంసీ చైర్మన్ పోలెపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రెండు వందల యాభై ఎనిమిది మందికిపై ఉన్న పాఠశాలలో ఏ, బీ సెక్షన్‌లు ఉన్నందున ఉపాధ్యాయురాలి డిప్యుటేషన్‌ను నిలిపివేయాలని డీఈఓ భిక్షపతి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డిలను కోరారు. పాఠశాలలో విద్యార్థులను, ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేస్తున్న హెచ్‌ఎం మాధవిని తొలగించి గెజిటెడ్ హెచ్‌ఎంను కేటాయించాలని విద్యాశాఖ అధికారులను కోరారు. ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు బోడ శ్రీనివాస్, ఉపేందర్, కిట్టు, అంజన్‌కుమార్‌రెడ్డి, మస్తానా, స్వరూప పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి



నకిరేకల్ : మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నకిరేకల్ : ఓటు ఉన్న ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్ అన్నారు.ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నియోజకవర్గ కేంద్రమైన నకిరేకల్‌లో శనివారం నేను ఓటు వేస్తా అనే నినాదంతో ఓటుపై అవగాహన కల్పించడం కోసం 5 కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మెయిన్ సెంటర్‌లో అదనపు కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు వినియోగంపై యువత కూడా ప్రజలను చైతన్యం చేయాలన్నారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్, శాలిగౌరారం సీఐలు రాజశేఖర్, రాఘవరావు, స్థానిక తహసీల్దార్ ప్రసాద్‌నాయక్, ఎంపీడీఓ అండాలు, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, ఎస్ఐలు సుధీర్, గోపికృష్ణ, నకిరేకల్‌లోని యువత, వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

చండూరు : ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు శనివారం మునుగోడు అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దామోదర్ ఆధ్వర్యంలో నేను ఓటు వేస్తాను అనే నినాదంతో 5 కే రన్ ను అధికారులు, ఓటర్లు నిర్వహించారు. సంస్థాన్ నారాయణపురం తహసీల్దార్ కృష్ణ జెండా ఊపి 5 కే రన్ ప్రారంభించారు. కార్యక్రమంలో చండూరు సీఐ రాములు, ఎన్నికల డీటీ దీపక్, మున్సిపల్ కమిషనర్ మొయిజుద్దిన్, ఎంపీడీఓ యాకూబ్‌నాయక్, డిప్యూటీ తహసీల్దార్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా కేవీఎస్ ఫౌండేషన్



నాంపల్లిలో కర్నాటి విద్యాసాగర్ ఇచ్చిన స్థలంలో నిర్మించిన ప్రభుత్వ కార్యాలయం



గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా అందజేసిన అంబులెన్స్

- మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు
- 20 ఏళ్లుగా ప్రజా సేవ చేస్తున్న కర్నాటి విద్యాసాగర్

చండూరు : నియోజకవర్గంలోని పేద విద్యార్థులకు చదువు చెప్పించడం నుంచి వైద్యం అందించే వరకు, పేద ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఆదుకునేందుకు నేనున్నానంటూ అండగా నిలుస్తున్నారు నాంపల్లి మండల కేంద్రానికి చెందిన కేవీఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కర్నాటి విద్యాసాగర్. సుమారు 20 ఏళ్లుగా నియోజకవర్గ ప్రజల మధ్యే ఉంటూ సేవ చేస్తున్నారు. నిత్యం వివిధ సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు చూరగొంటున్నారు.

కేవీఎస్ ఫౌండేషన్ ద్వారా చేసిన సేవా కార్యక్రమాలు

- నాంపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయానికి రూ.3 కోట్ల విలువైన స్థలాన్ని ఉచితంగా అందించారు.
- గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా ఫ్లోరైడ్ బాధితుడు అంశాల స్వామికి శివన్నగూడలో ఇల్లు నిర్మించి ఇచ్చారు.
- గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాంపల్లి మండల పరిసర ప్రాంత ప్రజల కోసం అంబులెన్స్‌ను ప్రభుత్వ ఆస్పత్రికి ఉచితంగా అందించారు.
- గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా మునుగోడు నియోజకవర్గంలోని పలు చేనేత కుటుంబాలకు ఆసు యంత్రాలు అందించారు.
- నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించారు.
- నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వివిధ యువజన సంఘాలకు, కుల సంఘాలకు వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు.
- బంగారిగడ్డలో రూ.5 లక్షల నిధులతో పార్క్ ఏర్పాటు చేయించి మొక్కలు నాటారు.
- నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు, స్టడీ మెటీరియల్, నోట్ బుక్స్, పరీక్ష ప్యాడ్లు అందించారు.
- నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాల్లో నాభి శిలా ఉత్సవాలకు, కల్యాణోత్సవాలకు, ఆలయాల నిర్మాణాలకు, జాతర్ల నిర్వహణకు, అన్నదాన కార్యకమాల నిమిత్తం లక్షలాది రూపాయలు అందించారు.
- పేద కుటుంబాలకు చెందిన ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక సహాయంతోపాటు పెళ్లి కానుక అందించారు.
- ఆపదలో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తున్నారు.
- నియోజకవర్గంలోని యువతకు క్రీడా సామగ్రి కిట్లు అందించారు.
- నియోజకవర్గంలోని పలు చేనేత కుటుంబాలకు నూలు, వైండింగ్ మిషన్లను, అచ్చులు, కన్నెలు, నాడేలు అందించి ప్రోత్సహించారు.
- కోవిడ్ సమయంలో ప్రభుత్వానికి రూ.10 లక్షల విరాళం అందించారు.
- కేరళ వరద బాధితులకు తనవంతు సహాయంగా విరాళాలు అందించారు.
- కోవిడ్ సమయంలో జిల్లా పోలీసు యంత్రాంగానికి మూడు లక్షల రూపాయల విలువ చేసే శానిటైజర్స్ అందించారు.
- నియోజకవర్గంలో కరోనా బాధితులకు లక్షల విలువ చేసే నిత్యావసర సరుకులు ఉచితంగా అందించారు.
- నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు డిజిటల్ ల్యాబ్, కంప్యూటర్స్ అందించారు. సరస్వతీ దేవి విగ్రహం ఏర్పాటుచేశారు.

సేవ చేయడమే లక్ష్యం



పేద, మధ్య తరగతి కుటుంబాలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నా. ప్రజలకు అండగా ఉండడం నాకేంతో సంతృప్తినిస్తుంది. గ్రామాల్లో ఉచిత వైద్యశిబిరాలు, ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తున్నా. విద్యార్థుల ఉన్నత చదువులకు భరోసా కల్పిస్తూ పేద కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకుంటున్నా. కోట్ల విలువ గల నా సొంత భూమిని ముఖ్యమంత్రి కేసీఆర్ స్ఫూర్తితో దానం చేశా. మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా అంబులెన్స్ అందించా. నియోజకవర్గ ప్రజలకు ప్రతి నిత్యం అందు బాటులో ఉంటూ ఆదుకుంటూనే ఉంటా.

–కర్నాటి విద్యాసాగర్, కేవీఎస్ ఫౌండేషన్

వ్యక్తిగత పరిశుభ్రతతో వ్యాధులు దూరం

మాడుగులపల్లి : వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులు దరి చేరవని ఆగామోత్కూర్ ఆరోగ్య ఉపకేంద్రం వైద్యాధికారి కార్తీక్ అన్నారు. మండలంలోని చిరుమర్తి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై శనివారం ఆయన అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం



నల్లగొండ : సాక్షి ఫొటోగ్రాఫర్ భజరంగ్‌ప్రసాద్‌ను సన్మానిస్తున్న కలెక్టర్ ఆర్‌వీ .కర్ణన్



నల్లగొండ టూటౌన్ : కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ : కలెక్టర్ క్యాంప్ కార్యాలయం, జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్, ఎస్పీ అపూర్వరావు, ఫొటో జర్నలిస్టులు కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ఫొటో జర్నలిస్టులను సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ మాట్లాడుతూ ఒక ఫొటో వెయ్యి పదాల సారాంశాన్ని తెలుపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫొటో జర్నలిస్టులు కంది భజరంగ్ ప్రసాద్, కంది శ్రీనివాస్ ప్రసాద్, కన్నబోయిన కనకయ్య, కొల్లోజు భవాని ప్రసాద్, చిలుముల నరేందర్, కారింగు శ్రీనివాస్, యశ్వంత్, రామలింగం, మధు తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ టూటౌన్ : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఫొటో జర్నలిస్ట్ అసోసియేషన్ (టీపీజేఏ) ఆధ్వర్యంలో శనివారం నల్లగొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి కేక్ కట్‌చేసి ఫొటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డులకు ఎంపికైన ఫొటో జర్నలిస్టులు ముచ్చర్ల విజయ్, ముచ్చర్ల శ్రీనివాస్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అసోసియేషన్ అధ్యక్షుడు సింగం వెంకటరమణ, కంది వేణుగోపాల్, ఆకాష్, నగర భాస్కర్, కారింగ్ వెంకటేశ్, నాగేశ్వర్‌రావు, సందీప్ పాల్గొన్నారు.

చిట్యాలలో..

చిట్యాల : పట్టణంలో ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా లూయిస్ డాగూరె చిత్రపటానికి అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు యేళ్ళ భయ్యన్న, జిల్లా సహాయ కార్యదర్శి ముప్ప సుఖేందర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఆవుల ఆనంద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నల్ల నర్సిరెడ్డి, దేవనబోయిన సైదులు, ఏనుగు రవీందర్‌రెడ్డి, గాలి యాదగిరి, నూనె యాదగిరి, కన్నెబోయిన నరేందర్, గంజి వేణు, చిర్రబోయిన రవి, గుండాల లింగస్వామి, జటంగి శేఖర్, చొప్పరి లింగస్వామి, మూడుదుడ్ల శ్రీధర్ పాల్గొన్నారు.

కట్టంగూర్ : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని మండల ఫొటోగ్రాఫర్లు శనివారం కట్టంగూర్‌లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీమన్నారాయణ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మీడియా ఇన్‌చార్జ్ ముశం లక్ష్మణ్, మండల కార్యదర్శి శ్యామల తుకారం, ఉపాధ్యక్షులు వేముల బొబ్బలి రాజాగౌడ్, శ్రీరామోజు సత్యనారాయణచారి, వెల్మకంటి వెంకన్న, శిగ శ్రీను, నల్ల నరేష్, శేఖర్ పాల్గొన్నారు.



నార్కట్‌పల్లిలో..



కట్టంగూర్ : కేక్ కట్‌చేస్తున్న శ్రీమన్నారాయణ

నార్కట్‌పల్లిలో..

నార్కట్‌పల్లి : మండల ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లూయిస్ డాగూరే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మండల కేంద్రంలోని మునుగోడు చౌరస్తా నుంచి అమ్మనబోలు చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఫొటోగ్రాఫర్ల యూనియన్ మండల అధ్యక్షుడు కన్నెబోయిన నర్సింహ, ప్రధాన కార్యదర్శి గౌరీదేవి నరసింహ, కోశాధికారి నీలం శివరాం, జిల్లా ప్రచార కార్యదర్శి కొమ్ము యాదగిరి, సోమ వెంకట్‌రెడ్డి, ముంత వెంకన్న, పల్లె తిరుమల్, వెల్లంల వెంకన్న, మల్లేషం, సతీష్, భాషా, వెంపటి లింగస్వామి, అశోక్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం మునుగోడు మండలంలోని ఫొటోగ్రాఫర్లు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ముందుగా లూయిస్ డాగూరే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్ల సంఘం మండల అధ్యక్షుడు మాదగోని సైదులు గౌడ్ ప్రధాన కార్యదర్శి కాటం వెంకన్న గౌడ్, నూకల లింగస్వామి, పున్న రాజు, రావిరాల కుమారస్వామి, పోలే భిక్షం, రమేష్, అశోక్, సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మునుగోడు : కేక్‌కట్ చేస్తున్న ఫొటోగ్రాఫర్లు



చిట్యాలలో..

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



చిట్యాల : రాజమణితో స్నేహితులు

మునుగోడు : మండలంలోని పులిపలుపుల గ్రామానికి చెందిన కాయిత బుచ్చయ్య అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. బుచ్చయ్య వైద్యఖర్చుల నిమిత్తం మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పంపిన రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని ఆ గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు దోటి నారాయణ శనివారం బుచ్చయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు ఉన్నారు.

స్నేహితుడి కుటుంబానికి..

మునుగోడు మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన అన్నం కృష్ణ ఇటీవల మృతిచెందగా ఆయన కుటుంబాన్ని ఆదుకునేందుకు చిన్ననాటి స్నేహితులు ముందుకువచ్చారు. రూ. 20వేల నగదు పోగుచేసి శనివారం కృష్ణ కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా పులిపలుపుల గ్రామానికి చెందిన బొల్గూరి శ్రీరాములు అనారోగ్యంతో మృతి చెందగా అతడి అంత్యక్రియల నిమిత్తం ఆ గ్రామానికి చెందిన బీజేపీ మండల నాయకుడు దోటి నారాయణ రూ. 10 వేలు అందజేశారు.

మాదగోని శ్రీనివాస్ ఆర్థికసాయం

కనగల్ : మండల పరిధిలోని పొనుగోడు గ్రామానికి చెందిన బొమ్మకంటి రమేష్ అనారోగ్యంతో బాధపడుతూ నల్లగొండ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. శనివారం రమేష్‌ను బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ పరామర్శించి రూ.10 వేల ఆర్థికసాయం అందించారు. ఆయన వెంట బీజేపీ మండల అధ్యక్షుడు పులకరం భిక్షం ఉన్నారు.

జంగమయ్యగూడెంలో..

కనగల్ మండల పరిధిలోని జంగమయ్యగూడెం గ్రామానికి చెందిన ఆదిమల్ల పెద్దులమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. నిరుపేద కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ పట్టణ కార్యదర్శి కన్నెబోయిన అంజియాదవ్ శనివారం రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు.

చిట్యాల మండలంలో..

చిట్యాల : మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన కొండ ప్రసాద్‌గౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో ఆ గ్రామానికి చెందిన శ్రీరామాంజనేయ లారీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేకరించిన రూ.15 వేల నగదును శనివారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు లోడే సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు పాకాల ఉపేందర్, కార్యదర్శి మెట్టు నరేందర్, వార్డు సభ్యుడు మెట్టు నాగశంకర్, రూపని దుర్గయ్య, రొండి శంకర్, మామిళ్ళ సుధాకర్, మంటిపల్లి మల్లేష్, లోడే రామకృష్ణ పాల్గొన్నారు.

స్నేహితురాలికి ..

ఆపదలో ఉన్న స్నేహితురాలికి అండగా నిలిచారు చిట్యాల పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ 1991–92 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు. వివరాలు.. జెడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థిని రాజమణి కుమారుడు ఇటీవల మృతి చెందాడు. పేద కుటుంబానికి చెందిన ఆమెను ఆదుకునేందుకు ఆమెతో కలిసి చదువుకున్న విద్యార్థులు, స్నేహితులు రూ.లక్ష ఇరవై రెండు వేల ఐదు వందలు సేకరించి అందజేశారు. పూర్వ విద్యార్థులు గోదుమగడ్డ ప్రవీణారెడ్డి, జడల చినమల్లయ్య, దౌలతాబాద్ వాసుదేవశర్మ, జయారపు రామకృష్ణ, రుద్రవరం కృష్ణ, జంగయ్య, విజయసారథి, వెంకన్న పాల్గొన్నారు.

కేతేపల్లిలో..

కేతేపల్లి : మండలంలోని కొప్పోలు గ్రామానికి చెందిన కేశబోయిన నాగయ్యయాదవ్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. గ్రామంలోని యాదవ్ యూత్ ప్రతినిధులు శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.24,500 ఆర్థిక సాయం అందజేశారు.

నేటి నుంచి గృహ సంపర్క్ అభియాన్

నల్లగొండ టూటౌన్ : ఎస్సీ కాలనీల్లో గృహ సంపర్క్ అభియాన్ కార్యక్రమం చేపట్టి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోలి ప్రభాకర్ అన్నారు. శనివారం నలగొండ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన ఎస్సీ మోర్చా పదాధికారుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా ఈ నెల 20 నుంచి గృహ సంపర్క్ అభియాన్ కార్యక్రమం చేపట్టాలని కోరారు. దళితులకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన మోసాన్ని ఎండగట్టాలని కోరారు. దళితబంధు అర్హులైన వారందరికీ ఇవ్వకుండా దగా చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పోతెపాక సాంబయ్య, బీపంగి జగ్జీవన్, ఎర్ర వెంకటేశ్వర్లు, బాకి నర్సింహ, డాకయ్య, దేవేందర్, శివ, రాజారాం, సైదులు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నివారణపై అవగాహన



సర్వే నిర్వహిస్తున్న ఎన్జీ కళాశాల విద్యార్థులు

రామగిరి(నల్లగొండ): ఎన్జీ కళాశాల విద్యార్థులు నల్లగొండ పట్టణంలోని శ్రీనగర్ కాలనీ, శివాజీ నగర్‌లలో శనివారం క్షయ వ్యాధి బేస్ లైన్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలకు క్షయ వ్యాధి నివారణపై అవగాహన కల్పించినట్లు క్లస్టర్ కో ఆర్డినేటర్ శ్రీనాథ్ పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గంజి భాగ్యలక్ష్మి, సరిత, మహేశ్వరీ, అనిత, వెంకటయ్యలు పాల్గొన్నారు.